తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
11 మార్చి 2026
పేజీలు : 8

ప్రయాణికుల సౌకర్యార్థం హైదరాబాద్‌కు బస్సు సౌకర్యం

- పెద్దపల్లిలో బస్సు డిపో అనంతరం మరిన్ని బస్సులు!!!
- ఇచ్చిన హామీలు అన్నీ నెరవేరుస్తా!!!
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు!!!

సుల్తానాబాద్,మార్చి 10(జనంసాక్షి) : ప్రయాణికుల సౌకర్యార్థం కాల్వ శ్రీరాంపూర్ మండలం నుండి హైదరాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు.మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో హైదరాబాద్ కు నూతన బస్సు సౌకర్యాన్ని ప్రారంభించి స్వయంగా బస్సులో సుల్తానాబాద్ వరకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రయాణం చేశారు. సుల్తానాబాద్ బస్టాండ్ కు చేరుకున్న బస్సు కు సుల్తానాబాద్ మండల ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ నుండి ఓదెల మండలం కొలనూరు, సుల్తానాబాద్ మండలం మీదుగా కరీంనగర్ నుండి హైదరాబాద్ చేరుకుంటుందని అక్కడి నుండి సికింద్రాబాద్ చేరుకొని తిరిగి కరీంనగర్ మీదుగా కాల్వ శ్రీరాంపూర్ కు చేరుకొని కరీంనగర్ లో రాత్రి బస అనంతరం తిరిగి కాల్వ శ్రీరాంపూర్ నుండి ఉదయం బయలుదేరే విధంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ల సహకారంతో ఆర్టీసీ అధికారులతో చర్చించి బస్సు సౌకర్యం కల్పించామన్నారు. త్వరలో పెద్దపల్లి బస్ డిపో అనంతరం మరిన్ని బస్సుల సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మంత్రులను 15 బస్సులు అడగగా నాలుగు బస్సులు కేటాయించారని

అందులో ఒకటి మంగళవారం ప్రారంభించడం జరిగిందని 15 రోజుల అనంతరం తిరిగి మరిన్ని బస్సులను ప్రారంభిస్తామని అన్నారు. సుల్తానాబాద్ బస్టాండు ఇంజనీర్ల అభిప్రాయం మేరకు నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం రానున్న రోజులలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక బస్టాండ్ పరిసరాలను పరిశీలించారు. బస్టాండ్ లో పారిశుద్ధ్య కార్మికులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులను స్వయంగా పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధా కృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయిల రమేష్, శ్రీగిరి శ్రీనివాస్, ముస్త్యా ల రవీందర్, గాజుల రాజమల్లయ్య, వేగోళం అబ్బయ్య గౌడ్,గరిగే శ్రీనివాస్, అమీరి శెట్టి రాజలింగం, పన్నాల రాములు, మున్సిపల్ కమిషనర్ టి, రమేష్ , కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్, బాకం సాయికిరణ్, చింతల రాజు,తొర్రి కొండ ప్రభాకర్,గాదాసు మంజుల రవీందర్,అమిరిశెట్టి శ్రావణి రాకేష్,అమీర్ శెట్టి రాజలింగం,ఈర్ల స్వరూప శేఖర్,కౌన్సిలర్లతోపాటు దూడం ఆంజనేయులు,దూడంప్రకాష్,రఫిక్, బండ మాధవి లతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ❑ మున్సిపల్ చైర్మన్ పూల్కం రాజు
- ❑ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు సన్మానం

వేములవాడ (జనంసాక్షి): వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు లక్ష్మి పురంలో మంగళ వారం శ్రీరాజరాజేశ్వర రైతు మిత్ర సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్లను సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ రైతు మిత్ర సంఘం అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి తమ పాలకవర్గం అన్నివేళలా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. పట్టణంలోని విద్యుత్, నీటి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని చెప్పారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో, ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తూ వేముల వాడ పట్టణాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ముందుకు సాగుతు న్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కౌన్సిలర్ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- ❑ ఎంపీడీవో రాజేశ్వరి

రామడుగు(జనంసాక్షి): ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని రామడుగు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ రాజేశ్వరి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఐదవ రోజున మండలంలోని షానగర్ గ్రామంలో పనులను పరిశీలన చేశారు. సర్పంచ్ గునుకొండ శైలజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రోడ్డు పరిశుభ్రత శ్రమదానం కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు రోడ్డు మురికి కాలువలో చెత్త వేయవద్దని సూచించారు రోడ్లను ఆక్రమించి ఎలాంటి నిర్మాణాలు చేపట్ట వద్దన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని, క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు. ప్లాస్టిక్ వాడిన వారిని గుర్తించి జరిమానాలను విధించాలని తెలిపారు.

వివాహ వేడుకల్లో, శుభకార్యాలలో స్టీల్ ప్లేట్లు గ్లాసులు వాడాలని కళ్యాణమండపం యజమానులు తప్పనిసరిగా స్టీల్ వస్తువులను అందుబాటులో ఉంచాలని ప్లాస్టిక్ వస్తువులు వినియోగించినట్లయితే వారికి జరిమానా విధించాలన్నారు. గ్రామంలోనీ వీధి కుక్కలకు నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామంలో నీటి ఎద్దడి రాకుండా చూడాలని ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. నర్సరీలో అనుకూలమైన మొక్కలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గునుకొండ శైలజ, మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్ కుమార్ ఉప సర్పంచ్ చిరుత అంజయ్య, పంచాయతీ కార్యదర్శి పోన్నం మధుసూదన్, వార్డు సభ్యులు పర్లపెల్లి పుష్పలత శంకర్, పర్లపెల్లి నరేష్, పెంటి శంకర్, కొత్త అనిల్ ,తిరుపతి సైనీడ్ల, ఏఎన్ఎం సునీత,కరుణ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ-2లో గుర్తింపు సంఘంతో జీఎం స్ట్రక్చర్ సమావేశం

యైటింక్లయిన్ కాలనీ మార్చి 10 (జనంసాక్షి): సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో యాజమాన్యం మంగళవారం స్ట్రక్చర్ సమావేశం నిర్వహించింది. ఏరియా జీఎం బండి వెంకటయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నాయకులు పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. పెంచికల్ పేట శ్మశాన వాటికల్లో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి స్నానాల గదులను నిర్మాణం చేయాలని, ఎస్అండ్‌పీసీ చెక్ పోస్ట్‌ల వద్ద వేసవిలో ఏసీలను ఏర్పాటు చేయాలని, కార్మికులందరికి సీఎంపీఎఫ్ చిట్టీలను అందజేయాలని కోరారు. జీఎం ఆఫీసు, ఓసీపీ-3, పీఓ ఆఫీసు, వీకేపీ, సీహెచ్‌పీనందు 2011 సంవత్సరపు 13 జనరేటర్ సిస్టమ్‌లతో పని చేయడం చాలా ఇబ్బందిగా వుందని వాటి స్థానంలో కొత్త జనరేషన్ సిస్టమ్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈపీ ఫిట్టర్, ఎలక్ట్రీషియన్స్‌లకు డి నుండి సీ, సీ నుండి బీ, బీ నుండి ఎ ఐఈడీ నార్మ్స్ ప్రకారం యాక్టింగు కల్పించాలని, సెక్టార్-3 కాలనీలో క్వార్టర్స్ రూఫ్ లీకేజీ ఉన్న అన్ని టీ2 క్వార్టర్స్ డాంబర్ షీట్స్ వేయించాలని, అలాగే నిరుపయోగంగా ఉన్న కార్వర్టర్లకు వాటర్‌పైప్‌లైన్ డమ్మీ వేయించాలని,

ఫిల్టర్ బెడ్‌లకు ఉన్న లీకేజీలను ఆరికట్టాలని సూచించారు. వేసవి కాలం దృష్ట్యా కార్మికులకు నీటి సరఫరాలో అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కాలనీలోని క్వార్టర్లకు ప్రతి లైన్‌లో హ్యాండ్ పంప్‌బోర్‌వెల్ వేయించాలని కోరారు. ఓసీసీ-3 సీహెచ్‌పీలో దుమ్ము విపరీతంగా లేస్తుందని దాని నివారణ కోసం వాటర్ పాండ్స్‌ను ఏర్పాటు చేసి కార్మికుల ప్రాణాలను కాపాడాలని, టెండాల్ ప్రమోషన్స్ ఇప్పటి వరకు ఇవ్వలేదని వెంటనే ప్రమోషన్స్ కల్పించాలని కోరారు. ఈ సమస్యలన్నింటిని జీఎం సానుకూలంగా స్పందించినట్లు గుర్తింపు సంఘం నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో గుర్తింపు సంఘం నాయకులు బ్రాంచి సెక్రటరీ జీగురు రవీందర్, బీ. అన్నారావు, మామిడి మహేందర్, కే. రాజరత్నయ్య, గంధం సాంబశివరావు, రవికుమార్, ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఏజీఎం (ప) పీ. అరవిందర్‌రావు, ఏరియా సేఫ్టి అధికారి సంతోష్ కుమార్, వీకేపీ ఏజెంట్ నేహ్రూ, డీజీఎం(ఎ) వెంకటరాంరెడి, అధికారులు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మార్చి 10(జనంసాక్షి) : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండ లంలోని తహసిల్దార్ కార్యాలయం,ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ షెడ్యూల్ కులముల బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మండల రెవెన్యూ అధికారి నూతన కార్యాలయ నిర్మాణ పనులు పరిశీ లించి పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ 99 రోజుల కార్యాచరణ లో భాగంగా మండలంలో రెవెన్యూ శాఖ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని సూచించారు.మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు పటిష్టంగా జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోడ్ల పై ఎక్కడ చెత్త ఉండటానికి వీలు లేదని, పిచ్చి మొక్కలు,తొలగించాలని, ఖాళీ స్థలాలో చేత్త పేరుకు పోకుండా సంబంధిత యాజమాన్యులు బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.షెడ్యూల్డ్ కులముల బాలుర వసతి గ్రహం ను ఆకస్మికంగా తనిఖీ చేసి డైనింగ్ హాల్, కిచెన్ పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని,వార్డెన్ సమయపాలన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాటించాలని విధులలో నిర్లక్ష్యం చెస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ జగదీశ్వరరావు, రామ్మోహన చారి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మార్చి 10(జనంసాక్షి) : పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజలకు పిలుపునిచ్చారు .సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయం ప్రాంగణంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీ రెడ్కో) ఆధ్వర్యంలో ప్రజలకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై విశిష్ట ప్రచారం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతి విద్యుత్ వినియోగదారుడు తమ ఇళ్ల రూఫ్ పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని, కార్బన్ ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో ఈ పథకం పై విస్తృత ప్రచారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కనీసం 10 మంది లబ్ధిదారులు తమ ఇంటి రూఫ్ పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. మూడు కిలోవాట్ల సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం 78,000 సబ్సిడీ అందిస్తుందని, ప్రతి నెల దాదాపు 2000 రూపాయల వరకు విద్యుత్ బిల్లు ఆదా చేయవచ్చని తెలిపారు.సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి పర్యావరణ హితమని మిగులు విద్యుత్ ను గ్రిడ్ కు ఇస్తూ అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని సూచించారు. పీఎం సూర్య పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్ ఎస్ఈ వి. గంగాధర్, డీ.ఈ రాజ బ్రహ్మయ్య చారి, రెడ్ కో జిల్లా మేనేజర్ డి. మనోహర్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ కళాశాల లో 6 షార్ట్ టర్మ్ కోర్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు

పెద్దపల్లి,మార్చి 10(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 6 షార్ట్ టర్మ్ కోర్సులను ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణా రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఐటీఐ లను పట్టించుకోలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏటీసీ లు గా మార్చి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాం ..1.75 లక్షల సి ఎస్ ఆర్ నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చాం,నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు కల్పించాం.ఏటీసీ లను అందరూ సద్వినియోగం చేసుకోవాలి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నుగ్గిళ్ల మల్లయ్య మరియు కౌన్సిలర్లు మరియు కళాశాల ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి మరియు విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మార్చి 10(జనంసాక్షి) : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనీ కు చెందిన గంగాదేవి శ్రీనివాస్ దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.భోజన్న పేట గ్రామానికి చెందిన ఆవుల వసంత తమ గ్రామంలో ఇంటి నిర్మాణం చేసుకుంటున్న సమయంలో నిర్మాణ పనులను కొందరు అనుమతి లేదంటూ అడ్డుకుంటున్నారని, ఇంటర్ నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కు రాస్తూ విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన సంపూర్ణ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని, బేస్మెంట్ వరకు నిర్మాణం చేసినప్పటికీ మొదటి విడత బిల్లు డబ్బులు రాలేదని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ యాదవ్

పెద్దపల్లి,మార్చి 10(జనంసాక్షి) : మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడాలని కమాన్ పూర్ మండలం పెంచికల్పేట గ్రామ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ పల్లె మాధవి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గ్రామ వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బందిని శాలువాతో సత్కరించారు.సర్పంచ్ మాట్లాడుతూ మహిళలే కుటుంబానికి అండ అని, సమాజానికి బలం అన్నారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని, ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా,రాజకీయంగా,సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు.వారితో గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

మూలసాల పెద్దమ్మ దేవాలయానికి లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి వారు మోటార్ బహుకరణ

పెద్దపల్లి,మార్చి 10(జనంసాక్షి) : లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో రాజరాజేశ్వర ఎలక్ట్రికల్స్ యజమాని లయన్ మిట్టపల్లి శ్రీధర్ ఆర్థిక సహాయంతో మూలసాల గ్రామ పెద్దమ్మ దేవాలయానికి 7,000/- రూపాయల విలువచేసే విద్యుత్ మోటార్ ని బహుకరించడం జరిగింది.మూలసాల గ్రామ సర్పంచ్ జూపాక శ్వేత వెంకటేష్ తమ గ్రామ శపెద్దమ్మ దేవాలయానికి ఒక మోటార్ అవసరం ఉందని లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించిన రాజరాజేశ్వర ఎలక్ట్రికల్స్ షాప్ యజమాని లయన్ మిట్టపల్లి శ్రీధర్ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి 7,000/- రూపాయల విలువచేసే మోటార్ ని లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి సభ్యుల సమక్షంలో మూలసాల గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్థులకి అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ పెద్దపల్లి సెక్రటరీ మీసాల సత్యనారాయణ మాట్లాడుతూ లయన్ మిట్టపల్లి శ్రీధర్ ఉదార స్వభావంతో మోటార్ ని అందించడం అభినందించదగ్గ విషయమని గతం లో కూడా లయన్ శ్రీధర్ అనేకసార్లు అనేక దేవాలయాలకి మోటార్లు ఇతర సామాగ్రి వితరణ చేశారాని ఇటీవల కాలంలో లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి లో చేరిన రెండు నెలల కాలంలో క్లబ్ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఇలాగే మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమం లో దాత లయన్ మిట్టపల్లి శ్రీధర్ తో పాటు మూలసాల సర్పంచ్ జూపాక శ్వేత వెంకటేష్,లయన్స్ ఇంటర్నేషనల్ జోనల్ చైర్మన్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు,ట్రెజరర్ లయన్ కళాశికం మహేందర్ రావు, లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి,లయన్ కావేటి రాజగోపాల్,లయన్ వేల్పుల రమేష్,లయన్ కే.మహేందర్ రెడ్డి,లయన్ జక్కుల సాయిలు కేశ నర్సయ్య,కారుపాకాల సుదర్శన్ చొప్పరి గట్టయ్య,సారంపల్లి కుమార్,పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతులకు నీళ్ళు విడుదల చేసి: రైతులను ఆదుకోవాలి

వీణవంక, మార్చి 10:(జనం సాక్షి) వీణవంక వ్యవసాయ రైతు వరి పంటలు పొట్టదశకు వచ్చి సరిపడా సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని,ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వీణవంక రైతులుప్రభుత్వాన్ని,ఇరిగేషన్ శాఖ డీఈని కోరారు.వీణవంక మండల కేంద్రంలోని స్థానిక బీరన్న దేవాలయం ఆవరణలో ఈ సందర్భంగా రైతులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వీణవంక పెద్ద చెరువు తూము గత నాలుగు సంవత్సరాలుగా మరమత్తులు చేయకుండా ఉండటంతో సాగు నీరు వృథాగా పోతుందని అన్నారు.ఈ చెరువు కింద సుమారు రెండు వందల ఎకరాల మాగాణి సాగవుతుందని,ఈ చెరువుపై ఆధారపడి సుమారు వెయ్యి మంది రైతు కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని తెలిపారు.కష్టపడి పంట పండించి రైతుకు పంట చేతికి వచ్చే సమయంలో నీళ్ళు లేకపోతే ఎండిపోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం,ఇరిగేషన్ అధికారులు స్పందించి వెంటనే ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా బేతిగల్ చెరువును నింపితే దానిలో నుండి వచ్చే నీటితో వీణవంక చెరువు నిండుతుందని పేర్కొన్నారు.సరిపడా సాగనీటిని విడుదల చేసి అన్నదాతలను ఆదుకోవాలని కోరారు.లేనియెడల ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఎండిపోయి రైతుల'బతుకులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం హుజూరాబాద్లో ఇరిగేషన్ ఏఈ ప్రత్యూషను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు నీల మొండయ్య,డి. రవీందర్,వేణు రవి,సంపత్, ఎమ్.సమ్మయ్య,రాములు,గెల్లు కొమురయ్య,రంజిత్, శ్రీనివాస్,పోచయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఘటన..పోరాట యోధుడు రాయల సుభాష్ చంద్రబోస్

న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి నరేష్

గోదావరిఖని, జనంసాక్షి : సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ మాజీ రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 10వ వర్ధంతి సందర్భంగా మంగళవారం గోదావరిఖని. ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ మాట్లాడుతూ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) పార్టీలో సుదీర్ఘకాలంగా రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉద్యమ బాధ్యతలు నిర్వహించారన్నారు.

ప్రతిఘటన పోరాటపంథా లో 48 ఏళ్లపాటు తన జీవిత తుది శ్వాస వరకు రహస్య జీవితం గడిపారన్నారు. రవన్న చంద్ర పుల్లారెడ్డి చేపట్టిన ప్రజా యుద్ధపంథా మార్గంలో గోదావరి లోయ పోరాటాలను నిర్మించి వేలాది ఎకరాల భూములను పేద ఆదివాసి గిరిజన ప్రజానీకానికి సాధించి పెట్టాడన్నారు. ఆదివాసులకు అనేక గ్రామాలను నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలను తీర్చాడన్నారు. పార్టీని ఐక్యంగా ముందుకు తీసుకుపోవడానికి రవన్న కృషి ఎనలేనిదని అన్నారు. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ 2016 మార్చి 9వ తారీఖున బ్రెయిన్ స్ట్రోక్ గురై భౌతికంగా దూరం అవడం భారత విప్లవోద్యమానికి, విప్లవకారులకు తీవ్రమైన నష్టమన్నారు. కామ్రేడ్ రవన్న ఆశయ సాధనకై అందరం పునరాంకితమవ్వాలని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ, భారతదేశ చట్టాలన్నింటిని కార్పొరేట్

శక్తులకు అనుకూలంగా మారుస్తూ తన ఫాసిస్టు పాలనను నెలకొల్ప డానికి మరింత దూకుడుగా ముందుకు వస్తుందన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో విప్లవకారులను అంతమొందిస్తుందన్నారు. ప్రశ్నించే వారందరినీ అర్బన్ నక్సలైట్ల పేరుతో అక్రమ కేసులు పెట్టి నిర్బంధి స్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమీషన్లు దండుకోవడానికి మూసి సుందరీ కరణ ప్రాజెక్టును చేపడుతుందన్నారు. రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) స్వప్నించిన సమసమాజ స్థాపనకై, నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం బలమైన మిలిటెంట్ ప్రజా ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, కార్యదర్శి ఏ వెంకన్న సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బి అశోక్ చిలుక శంకర్, బతుకుల రాజన్న, స్థానిక నాయకులు కే ధర్మేందర్, ఎస్ ప్రసాద్,అవినాష్, శ్రీనివాస్ ,బొట్టు రవికుమార్, ప్రేమ్ కుమార్.తదితరులు పాల్గొన్నారు.

మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొప్ప నర్సయ్య

ముస్తాబాద్ మార్చి 10 (జనం సాక్షి) ముస్తాబాద్ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షు లుగా గూడెం గ్రామా నికి చెందిన బొప్ప నరసయ్య ఏకగ్రీవ ంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఉన్న మున్నూరు కాపు సంఘ సభ్యులకు నాయకులకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను నాకు సహకరించినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మున్నూరు కాపు వాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వపరంగా ఆదుకోవాలి రాజకీయంగా, గాని విద్య, రంగాల్లో గాని గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు, ప్రధాన కార్యదర్శిగా తోట ధర్మేందర్, ఉపాధ్యక్షులుగా కుక్కల దేవేందర్ మెంగని శ్రీనివాస్, కోశాధికారిగా ఆది లక్ష్మణ్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఇట్టి సమావేశంలో మాజీ మండల అధ్యక్షులు మెంగని రాజు అన్ని గ్రామాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మెంగని మనోహర్ రాష్ట్ర నాయకులు శీలం స్వామి, జిలేల్లా మల్లేశం, లక్ష్మణ, బొప్ప విష్ణు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

ముస్తాబాద్ మార్చి 10 (జనం సాక్షి)ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానం మేరకు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిరు పేదలకు అండగా నిలుస్తూ వారికి గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రవేశపెట్టారు. ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందాలు అనే ఉద్దేశంతో ప్రతి పథకాన్ని అందజేస్తూ రాష్ట్రంలో సుబిక్ష పాలన అందిస్తున్ననీ అన్నారు. లబ్ధిదారులైన కరెడ్ల మహేశ్వరి రాధాక్రిష్ణ, జెల్లా అనసూయ ఆంజనేయులు, కొమ్మట రాము జయ ఇద్దరమ్మా ఇల్లు రావడంతో ఆందోత్సవం లో మునిగారు ముఖ్యమంత్రి గారికి నాయకులకు ధన్యవా దాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జలరాజు, మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ ,నామాపూర్ సర్పంచ్ మాదాసు అనిల్ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తాళ్ళ విజయ్ రెడ్డి, వార్డ్ మెంబర్ రంజాన్ నరేష్ ,సీని యర్ నాయకులు అరుట్ల మహేష్ రెడ్డి, మిడిదొడ్డి భాను ఉచ్చిడి బాల్ రెడ్డి, మామిండ్ల ఆంజనేయులు, బండారి సాయి లబ్ది దారులు తదితరులు

మిషన్ భగీరథ పైప్ లైన్ లీకు

పంట పొలాల్లోకి వృధాగా పోతున్న నీరు

పిట్లం, మార్చి 10(జనం సాక్షి)మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ తో పంట పొలంలో నీరు వృధా అవుతున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరు పెట్టినట్టుగా మిషన్ భగీరథ అధికారులు వ్యవహరిస్తున్నారు. దీనితో స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యంగా ధర్మారం గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆరోపించారు. పిట్లం మండల పరిధిలోని చిన్న కొడప్గల్ నుండి ధర్మారం వెళ్లే దారిలో రోడ్డు ప్రక్కన మిషన్ భగీరథ నీరు వృధా అవుతుంది. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ దాదాపుగా గత వారం రోజుల నుండి లీకేజీ అవుతున్న సంబంధిత అధికారులు స్థానిక పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు ఆరోపించారు. తక్షణమే లీకేజీ అరికట్టి మళ్లీ పునారావృత్తం కాకుండా సంబంధిత అధికారులు పూర్తి జాగ్రత్తలు చేపట్టాలని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి దృశ్యాలు పునరావృతం కాకుండా అధికారులు దృష్టి సరించాలని ప్రజలు కోరుకుం టున్నారు. పంట పొలాల్లోకి నీరు చేరడంతో పంట పొలాలలో వాడేటువంటి క్రిమిసంహారక మందులు త్రాగునీటిలో కలవడం వల్ల ప్రజలకు తీవ్ర అనారోగ్యం కరమైన వ్యాధులు సంభవిస్తాయని పలువురు ఆరోపిస్తున్నారు మిషన్ భగీరథ లక్ష్యం తాగునీటి కొరకు కాబట్టి సురక్షితమైన త్రాగునీటిని అందించాలని పలువురు అధికారులను కోరుతున్నారు.

పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలి

ఎపిడి సత్యనారాయణ

ముత్తారం మార్చి 10(జనంసాక్షి) పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలోని పలు గ్రామాలలోని ఉపాధి హమీ పథకానికి సంబందించిన పెడింగ్ ఉన్న పలు పనులను ఈ నేల 31 తేదీ గడువులోగా పూర్తి చేయాలని అధికా రులకు పెద్దపెల్లి జిల్లా ఏపిడి సత్యనా రాయణ ఆదేశించారు .మం గళవా రం ఎంపీడీఓ కార్యాలయంలోని ఏపి వో గదిలో ఉపాధి హమీ పథకంలో చేపట్టిన వివిధ పనుల పురోగతిపై సంబంధిత అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2025-26 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన ఉపాధి హమీ నిధులతో ఆయా గ్రామాలలో చేపట్టిన పనులు సకాలంలో పూర్తి కావాలని అయన తెలిపారు.గ్రామీణ కూలీలకు సరైన సమయంలో వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని నూతన ఆర్థిక సంవత్సరానికి ఎలాంటి బిల్లులకు సంబంధించి పెండింగ్ ఉండవద్దని అయన తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా ఉన్నత అధికారులకు తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం దయ మని,ఈసి లక్ష్మణ్,టెక్నికల్ అసిస్టెంట్లు అంజయ్య,మహేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

ఆర్ ఎల్ సీ శరవనన్‌కు వినతిపత్రం ఇచ్చిన టీబీజీకేస్

గోదావరిఖని, జనంసాక్షి :హైదరాబాదు డివై సిఎల్సి ఆఫీసులో ఆర్ ఎల్ సి శరవణన్ ను కలిసి వినతి పత్రం అందజేసిన టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి.సింగరేణి కంపెనీలో 27.12.2023న రహస్య బ్యాలెట్ (సీక్రెట్ బ్యాలెట్) ద్వారా ట్రేడ్ యూనియన్ ఎన్నికలు నిర్వహించారని,ఆ ఎన్నికల ఫలితాల ఆధారంగా ఇప్పటివరకు 'గుర్తింపు పొందిన/ప్రాతినిధ్య' సంఘం హోదాను కంపెనీ సమావేశాలలో.. అధికారిక కార్యక్రమాలలో అమలు చేయడం జరుగుతుందన్నారు.నిబంధనల ప్రకారం, ఎన్నికల తేదీ నుండి నిర్ణయించిన 2 సంవత్సరాల పదవీ కాలం 26.12.2025తో ముగిసింది. ప్రస్తుత ఎన్నికల గడువు ముగిసినందున, కంపెనీలో తదుపరి ట్రేడ్ యూనియన్ ఎన్నికలు నిర్వహించి కొత్త ఫలితాలు వెలువడే వరకు, అన్ని రిజిస్టర్డ్ యూనియన్లకు సమాన హోదా కల్పించవలసిందిగా కోరమన్నారు.తద్వారా కంపెనీ నిర్వహించే అన్ని అధికారిక సమావేశాలు.. సంక్షేమ కార్యక్రమాలలో అన్ని సంఘాలకు సమాన ప్రాతినిధ్యం లభించేలా సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయవలసిందిగా మిర్యాల రాజిరెడ్డి సూచించారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్

సిరిసిల్ల టౌన్ మార్చి 10 (జనం సాక్షి) మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సిరిసిల్ల ఆపెరల్ పార్కులో తెలంగాణ డెవలప్ మెంట్ పోరం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాతిక్ చిత్రకారిణి యాసాల మమతను జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాతిక్ చిత్రకళ గురించి అడిగి తెలుసుకుని ఆమె ప్రతిభను అభినందించారు. మహిళల స్వయం సహాయక సంఘాల మహిళా సాధికారత కోసం చేస్తున్న కృషి గురించి కలెక్టర్ వివరించారు. ఈ రోజుల్లో మహిళలు ఆర్థికంగా సామాజికంగా స్వతంత్రంగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండి రాణించాల న్నారు. బాతిక్ చిత్రకారిణి యాసాల మమతను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాతిక్ చిత్రకళ ను ప్రోత్సహించిన తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యహక్కు చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

జమ్మికుంట, మార్చి 10 (జనం సాక్షి): తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రైవేట్ స్కూళ్లలో ఏప్రిల్ 01-2010లో అమలైన విద్య హక్కు చట్టం ప్రకారం6-14సంవత్సరాల వయస్సు గల బాల బాలికలు అందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా అన్ని ప్రైవేట్ స్కూళ్లలో అమలు చేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పుల్లూరి కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టం ప్రకారం అన్ని ప్రైవేట్ స్కూళ్లలో 25 శాతం బలహీన వర్గాలకుకేటాయించాలని8వ తరగతి వరకు ఎవరిని ఫెయిల్ చేయకూడదని,బాలబాలికలకు ఉచిత ప్రాథమిక నిర్బంధ విద్యను అన్ని ప్రైవేటు స్కూళ్లలో అమలయ్యేలా చూసే బాధ్యత స్థానిక సంస్థల దే అని ఆయన సూచిం చారు. బోధన ప్రమాణాలు, ఉపాధ్యాయులు, పాఠశాలల మౌలిక సదుపాయాలకు నిర్దిష్ట ప్రమాణాలు,విద్యార్థి నిష్పత్తి తరగతి గదులు పాటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిబంధనలను పాటించని ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలలపై త్వరలో ఆర్టిఏ యాక్ట్ 2009 ప్రకారంజాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

ప్రజా పాలనలో ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటా

రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్

గోదావరిఖని, జనంసాక్షి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిపొందిన కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించడం జరుగుతోంది. ఈ పథకం కింద నిర్మించబడిన 1వ డివిజన్ మేడిపల్లి విలేజ్ లో నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్‌వారితో పాటు మేయర్ మహంకాళి స్వామి హాజరై, నూతన గృహాన్ని ప్రారంభించి లబ్ధిదారులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అనే కలను నిజం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లక్ష్యం. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఎంతో మంది నిరాశ్రయులకు స్థిర నివాసం లభిస్తోంది. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని" తెలిపారు. లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం, స్థానిక నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు ప్రజలు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రోడ్డున శుభ్రం చేస్తున్న సర్పంచ్ లక్ష్మి

ముస్తాబాద్ మార్చి 10 (జనం సాక్షి) ముస్తా బాద్ మండలం రామ్రెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎర్రవెల్లి లక్ష్మి వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 భాగంగా రాంరెడ్డిపల్లి గ్రామంలో గ్రామంలో అన్ని రోడ్లు పరిశుభ్రంగా. డ్రైనేజ్ శుభ్రం చేయడం జరిగింది. ఇట్టి కార్య క్రమం లో ఉపస రంచ్ . వర్డ్ మెంబెర్స్. గ్రామ కార్యదర్శి రాజు ప్రజలు పాల్గొనడం జరింగింది.

గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ పై ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

ప్రభుత్వ నిర్లక్ష్యంపై బి,ఆర్,ఎస్,వి రాష్ట్ర నాయకులు రవి గౌడ్ ఆగ్రహం

సిరిసిల్ల టౌన్ మార్చి 10 (జనం సాక్షి) గురుకుల విద్యాసంస్థల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఆందోళనకరంగా ఉన్నాయని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద బి,ఆర్,ఎస్,వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు గురుకుల బాలికల వసతి గృహంలో కలుషిత ఆహారం కారణంగా సుమారు 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఘటన తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట గురుకుల విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురవుతున్నా ప్రభుత్వం, ముఖ్యమంత్రి స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా ఢిల్లీ పర్యటనల్లో బిజీగా ఉండటం బాధాకరమని తెలిపారు. గురుకులాల్లో ఆహార నాణ్యతపై ప్రభుత్వం వెంటనే సమీక్ష నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం గురుకుల వ్యవస్థను మెరుగుపరచాలని, లేకపోతే విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె. అప్రోచ్, అరికెల వినయ్ కుమార్, మార్గం కార్తికేయ, సాయి నవీన్, ఎస్.కె జుబేర్, లింగంపల్లి అబ్బి, అనురిత్, శివ తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశు ఆరోగ్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం

కౌన్సిలర్ రామతీర్థపు మాధవి

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 10 (జనం సాక్షి) మాతాశిశువుల సంక్షేమంపై ప్రస్తుత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కౌన్సిలర్ రామతీర్థపు మాధవి ఆరోపించారు. మంగళవారం వేముల వాడలోని 9 వార్డులో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రా శన, గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాలను మున్సిపల్ మాజీ చైర్మన్, కౌన్సిలర్ రామతీర్థపు మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతాశిశువుల సంక్షేమం విషయంలో ప్రస్తుత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాతాశిశు ఆరోగ్యం కోసం ప్రతిష్టాత్మక కార్యక్రమాలు ఉండేవని, ఆడబిడ్డ పుడితే రూ 13 వేలు,మగబిడ్డ పుడితే రూ 12 వేల ఆర్థిక సాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యేదని ఆమె గుర్తు చేశారు. కానీ నేడు ఆ ఆర్థిక భరోసా ఎక్కడా కనిపించడం లేదన్నారు .అంగన్వాడీ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూనే, ప్రభుత్వం ఇప్పటికైనా మాతాశిశు సంక్షేమంపై దృష్టి సారించాలని, గతంలోని సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో అంగన్వాడీ టీచర్ లత,ఎఎన్ఎం సృజన, ఆశ వర్కర్ లతా, పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్ మాధరి శ్రీనివాస్

గన్నేరువరం, మార్చి 09 (జనంసాక్షి): గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామంలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్ మాదరి శ్రీనివాస్ పరిశీలించారు. వేసవి కాలం దృష్ట్యా పనికి వచ్చే కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొలతల ప్రకారం పనిచేసి అత్యధిక వేతనం పొందాలని సూచించారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఐరిష్ విధానం వల్ల కూలీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ప్రభుత్వం వెంటనే ఈ విధానానికి స్వస్తి పలికి పాత పద్ధతిలోనే కూలీల హాజరు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు సంపతి కోమల, కత్తి శ్రీనివాస్, భూపాల రమేష్,మాడుగుల కరుణాకర్ రెడ్డి, మేటు అనిల్,ఆశ రేణుక ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

12న లింగాపూర్ లో ఉచిత మెడికల్ క్యాంప్

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి ఆర్.జి. 1.ఏరియా పరిధి ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా రామగుం డం ఏరియా .1 జీఎం డి.లలిత్ కుమార్ సూచన మేరకు ఈనెల 12న ఉచిత మెడికల్ క్యాంప్ ను నిర్వహించటం జరుగుతుందని అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి ఒక ప్రకనలో తెలిపారు. మెడికల్ క్యాంపులో సింగరేణిలో ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ఇట్టి ఉచిత వైద్య శిభిరాలను లను నిర్వహించటం జరుగు తుంది. ప్రజల ఆరోగ్య విషయంలో సింగరేణి ఉద్యోగులతో పాటు ప్రభావిత గ్రామా ప్రజల ఆరోగ్య విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నదని తెలిపారు. ఇట్టి మెడికల్ క్యాంప్ లో సీజనల్ వ్యాధులకు పరిక్షలు చేయటం జరుగుతుందని ఇందులో జ్వరం, జలుబు, బిపి, షుగర్, తదితర పరిక్షలు నిర్వహించి తగిన మందులను ఉచితముగా ఇవ్వటం జరుగుతుందని ఎండాకాలం దృష్ట్యా ఎదుర్కొం టున్న అనారోగ్య సమస్యలు, సిజనల్ వ్యాధులు రాకుండా తీసుకో వలసిన జాగ్రత్తల గురించి అవగాహన నిర్వహించనున్నామని, ఈ అవకాశాన్ని గ్రామస్తులందరు సద్వినియోగించుకోవాలని తెలిపారు.

చెక్ డ్యాంను పరిశీలించిన ఏపిడి

ముత్తారం మార్చి 10(జనంసాక్షి) ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన చెక్ డ్యామ్ పనులను మంగళవారం ఏపిడి సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హమీ నిధులతో చేపట్టిన పనులకు సంబంధించిన త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా ఈ నేల 31 లోపు పూర్తయిన పనులకు ప్రభుత్వం సకాలంలో డబ్బులు జామ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపెల్లి రాజయ్య,ఈసి లక్ష్మణ్,టెక్నికల్ అసిస్టెంట్ మహేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

కాళీ కుర్చీలకు శిక్షణ

ముస్తాబాద్ మార్చ్ 10 (జనం సాక్షి) నూతనంగా ప్రజల చేత ఎన్ను కోబడ్డ వార్డు సభ్యులకు ఐదు రోజులు శిక్షణ ఇచ్చి గ్రామాలలో ప్రతి వార్డుకు అభివృద్ధి పరిశుభ్రతపై అవగాహన కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ ఏర్పాటు చేస్తే రెండు రోజులు అవుతున్న శిక్షణకు వార్డు సభ్యులు హాజరు కాలేకపోవడం పై అనుమానాలు వ్యక్తం అవు తున్నాయి. వేలు ఖర్చు పెట్టిన ప్రభుత్వం ఫలితం శూన్యం. వార్డు సభ్యులు హాజరు కాలేకపోయారు. సంబంధించిన అధికారులు గ్రామాలలో నూతనంగా ఎన్నుకున్నటువంటి వార్డు సభ్యులు శిక్షణ కార్యక్రమానికి ఎందుకు హాజరు కాలేకపోయారని మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు కాళీ కుర్చీలు కనబడుతున్నాయి అంతంతమాత్రాననే వార్డు సభ్యులు హాజరయ్యారు

గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

మల్లాపూర్, మర్చి10(జనంసాక్షి) ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా ఐదవ రోజు మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో హనుమాన్ మందిరం పరిసరాల్లో రోడ్డు శుభ్రం గా ఊడ్చారు.డ్రైనేజీ లు శుభ్రం చేసారు. గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మేజర్ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,కార్యదర్శి గూరుడు శ్రీనివాస్,ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, వార్డు సభ్యులు ముష్కరి రమేష్, శనిగారపు లావణ్య,కదుర్క లక్ష్మి, ఏనుగు లక్ష్మి–వెంకట్ రెడ్డి,అంగన్వాడీ కార్యక ర్తలు రాధ, వసంత, గంగా భవాని, ఇందిర,ఆశా కార్యకర్తలు సరిత, రమ, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్ మార్చ్ 10 గల్ఫ్‌లో సేవాలాల్ తండ వాసి మృతి

ముస్తాబాద్ మార్చి 10 (.జనం సాక్షి)బతుకు తెరువు కోసం గంప డాశ తో ఎడారి దేశం వెళ్ళిన ఓ వలస కార్మి కుడు అకాల మరణం చెందాడు వివరా లకు వెళితే ముస్తాబాద్ మండలం సేవా లాల్ తండా శివారు బట్టు వాని తాళ్లు చెందిన దేవయ్య మంజుల దంపతుల కుమారుడురాగం ప్రశాంత్ 28. ప్రశాంత్ కు భార్య స్రవంతి చిన్న పాప ఉన్నారు గ్రామములో ఉపాధి లేక భార్యాబిడ్డల పోషణకై రెండు సంవత్సరాల క్రితం అప్పులు చేసి మస్కట్ దేశం వెళ్లాడు అక్కడ సంవత్సరం వరకు పని బాగానే ఉందని గత ఆరు మాసాల నుండి పనులు సరిగా లేక ఇటీవల గల్ఫ్ లో నెల కన్నా బాంబుల భయంతో తమ కుటుంబ సభ్యుల బెంగతో మనోవేదనతో ఉన్న ప్రశాంత్ సోమవారము ఒక్కసారిగా కుప్పకూలినట్లు అక్కడి సహచరుల ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందింది ప్రశాంతి మృతి వార్త కుటుంబ సభ్యులతో పాటు గ్రామములో ప్రతి ఒక్కరినీ కంటతడి పెడుతుంది ప్రభుత్వము అధికారులు నాయకులు స్పందించి తమ బిడ్డను మృతదేహాన్ని త్వరగా వచ్చే ఏర్పాటు చేసి పేద కుటుంబం అయినా ప్రశాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

రామలక్ష్మి పల్లెలో రేషన్ షాప్‌ను ప్రారంభించిన సర్పంచ్ ఎల్లవ్వ

ముస్తాబాద్ మార్చి 10(జనం సాక్షి)ముస్తాబాద్ మండలం రామలక్ష్మం పల్లె గ్రామంలో గ్రామ సర్పంచి కోటగిరి ఎల్లవ్వ ఎల్లయ్య ఆధ్వర్యంలో నూతనంగా గ్రామంలో చౌకదారుల దుకాణాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఎల్లవ్వ ఎల్లయ్య, ఈ సందర్భంగా మాట్లాడుతూ రామలక్ష్మం పల్లె నుండి ఆనూరు గ్రామానికి సరుకులకు వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా ఉండే దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వెలవలసి ఉండే ఇప్పుడు అధికారుల సహకారంతో రాసిన పల్లెలోనే గ్రామ ప్రజలకు కోరిక మేరకు సరుకులు ప్రతిరోజు పల్లెలోనే తీసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవునూరు సర్పంచ్ నక్క దాసరి రవి, బిజెపి మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్, మాచి సర్పంచ్ దమ్మ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ పాక రామస్వామి, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు

జనగామలో ఉచిత మెడికల్ క్యాంపు

గోదావరిఖని, జనంసాక్షి :రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జనగామ కార్పొరేటర్ ఆవుల తోకల శ్యామని –రమేష్ మెడికల్ క్యాంప్‌ను అధికారికంగా ప్రారంభిం చారు. యు.పి.హెచ్.సి.జనగామ ఆస్పత్రి ఈ క్యాంప్‌లో వివిధ విభా గాలకు చెందిన నిపుణులు అందుబాటులో ఉన్నారు .గైనకాలజిస్ట్ మహిళల ఆరోగ్య సమస్యల కోసం పీడియాట్రిక్ పిల్లల వైద్య సేవల కోసం,ఆప్తమాలజిస్ట్ కంటి పరీక్షల కోసం,ఆర్థోపెడిక్ ఎముకలు.. కీళ్ల సమస్యల కోసం,?డెంటల్ దంత వైద్యం, జనరల్ మెడిసిన్ సాధారణ ఆరోగ్య సమస్యల కోసం,నిపుణులైన వైద్యులతో పాటు జిఎన్ఎమ్ లు, ఏఎన్ఎంలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొని సేవలు అందించారు.పేద, మధ్యతరగతి ప్రజలకు ఒకే చోట ఇన్ని రకాల స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉండటం వల్ల మెరుగైన ఉచిత చికిత్స లభిస్తుం ది. ముఖ్యంగా 'ప్రజా–పాలన' లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం నేరుగాప్రజలవద్దకువైద్యసేవలనుతీసుకువెళ్లడం అభినందనీయం.

వార్డు సభ్యులకు శిశు సంక్షేమ శాఖ అధికారుల అవగాహన కార్యక్రమం

ముత్తారం మార్చి 10(జనంసాక్షి) పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల ప్రజా పరిషత్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన వార్డు సభ్యుల శిక్షణ శిబిరంలో భాగంగా జిల్లా మహిళా సాధికారత శాఖ అధికారులు అవగా హన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్,ఐసీడీఎస్ సీడీపీఓ ఉప్పులేటి పుష్పలత జిల్లా మహిళా సాధికారత శాఖ కో ఆర్డినేటర్ అరుణ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం ను వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు.బాలల సంరక్షణ,మహిళా చట్టాలు,ప్రభుత్వ పథకాలు,లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం,పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు,సఖి సేవలు, ప్రభుత్వం అమలు చేస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ లు 1098,181,14567,155326,15100ల గురించి వార్డు సభ్యులకు వివరించారు.గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, డిసిపి యూనిట్ హరీశ్ పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు క్యాడర్ ఎన్ జి వో సభ్యులు, ప్రకృతి ఎన్ జి వో కోఆర్డినేటర్ శ్యామల తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు వినతి పత్రం

మల్లాపూర్, మర్చి 10(జనంసాక్షి) మండల కేంద్రంలోశం కుస్థా పన చేసిన భవనాలకు మళ్ళీ చేయడం విడ్డూరంగా ఉంటుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన వివో ఏ భవనాలకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ శంకు స్థాపన చేసిన దానికి మళ్లీ ఈ నెల తొమ్మిదవ తేదీన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శంకుస్థాపన చేశారు. ఒకసారి చేసిన వాటికి మళ్ళీ చేయడం మండల ప్రజలను ఆవేదనకు గురి చేస్తుందని అన్నారు. ప్రోటో కాల్ పాటించని అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లా పూర్ సర్పంచ్ చిట్యాల రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టిపిసిలో సీఐఎస్ఎఫ్ 57వ రైజింగ్ డే వేడుకలు

గోదావరిఖని, జనంసాక్షి :సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) 57వ రైజింగ్ డేను మంగళవారం సీఐఎస్ఎఫ్ యూని ట్, ఆర్ఎస్టీపీఎస్ రామగుం డంలో ఘనంగా.. ఉత్సాహభరి తంగా నిర్వహించారు.ఈ సందర్భ ంగా సీఐఎస్ఎఫ్ యూనిట్ ఆర్ఎస్ టీపీఎస్ రామగుండం సిబ్బంది పరేడ్ గ్రౌండ్‌లో సాంప్రదాయిక సెరిమోనియల్ పరేడ్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీపీసీ (ఆర్ అండ్ టి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంతా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముఖ్య అతిథిని చంచల్ సర్కార్, కమాండెంట్, అలాగే ఎస్ఏ రాజు, డిప్యూటీ కమాండెంట్, ఓవికెఎస్ శాస్త్రి, డిప్యూటీ కమాండెంట్ ఆత్మీయంగా స్వాగతించారు.ఈ కార్యక్రమం కోసం పరేడ్ గ్రౌండ్‌ను అందంగా అలంకరించారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది సెరిమోనియల్ పరేడ్‌లో ఉత్సాహంగా పాల్గొని క్రమశిక్షణ, సమన్వయం మరియు ప్రొఫెషనలిజంను ప్రదర్శించారు. అనంతరం సీఐఎస్ఎఫ్ సిబ్బంది తమ రూమ్ ఇంటర్వెన్షన్ డెమో ద్వారా ఆపరేషనల్ సిద్ధత టాక్టికల్ నైపుణ్యాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి చందన్ కుమార్ సమంతా బెస్ట్ పరేడ్ కమాండర్, బెస్ట్ ప్లాటూన్కు బహుమ తులు ప్రదానం చేసి, వారి అద్భుత ప్రదర్శనను ప్రశంసించారు.ఈ వేడుకలకు ఎన్టీపీసీ మేనేజ్‌మెంట్ సీనియర్ అధికారులు, సీఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది మరియు సీఐఎస్ఎఫ్ కుటుంబ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారు దేశంలోని ముఖ్యమైన పరిశ్రమల భద్రత కోసం సీఐఎస్ఎఫ్ అందిస్తున్న సేవలను అభినందించారు.ఈ వేడుకలు దేశంలోని కీలక సంస్థలను రక్షించడంలో సీఐఎస్ఎఫ్ నిబద్ధత, ధైర్యం, ప్రొఫెషన లిజంను ప్రతిబింబించాయి.

విద్యార్థులు భయభ్రాంతులకు గురికాకుండా నిర్భయంగా పరీక్ష రాయాలి

జిల్లా విద్యాశాఖ కార్యాలయం కోఆర్డినేటర్ ఎం.సంతోష్

గూడూరు,మార్చి10(జనంసాక్షి):త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలలో గూడూరు మండల విద్యార్థులు భయభ్రాంతులకు లోనుకకుండా నిర్భయంగా పరీక్ష రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని జిల్లా విద్యాశాఖ కార్యాలయం కోఆర్డినేటర్ ఎం సంతోష్ పేర్కొన్నారు.మంగళవారం గూడూరు మండలంలోని పలు ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులు మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత పొందాలని ప్రేరణ కల్పించారు.కేజీబీవీ విద్యాల యం,బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు.అనంతరం మండల విద్యా శాఖ కార్యాలయంలో ఎంఈఓ రవికుమార్ తో కలిపి అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశా లల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులకు విద్యార్థుల విద్య,ఆరోగ్యం పట్ల తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ రవికుమార్ మాట్లాడుతూ మండలంలో ఈ సంవత్సరం 508 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్నారని వీరికి జిల్లా విద్యాశాఖ మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసిందని,తగినన్ని సౌకర్యాలు పరీక్షా కేంద్రాలలో కల్పించిందని ,విద్యార్థులు నిర్భయంగా ఎలాంటి భయం లేకుండా పరీక్షలు బాగా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ సి సంతోష్ సీఆర్పీలతో విద్యార్థుల,ఉపాధ్యాయుల ఆన్లైన్ అటెండెన్స్ పై సమీక్ష నిర్వహించి సిఆర్పి లకు, ఎమ్మార్పీ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

మొక్కలు నాటిన ఎంఈఓ రఘుపతి

చిట్యాల, మర్చి 10(జనం సాక్షి):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, మంగళవారం జయశంకర్ జిల్లా చిట్యాల మండలంలోని ఉన్నత పాఠశాలలో ఎంఈఓ రఘుపతి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మొక్కలు పెట్టడంతో పాటు వాటిని జాగ్రత్తగా సంరక్షించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి బొమ్మ శ్రీనివాస్, సదయ్య, నీలిమారెడ్డి, సరళ దేవి,విద్యార్థులు, పాల్గొన్నారు.

మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మార్చి 10(జనంసాక్షి) : విద్యార్థినులకు మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహా రం అందిం చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో కే.జి.బి.వీ ను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థి నులతో కలిసి భోజనం చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కేజీబీవీలోని తరగతి గదులు, డైనింగ్ హాల్ , కిచెన్ ఏరియా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచ్రణలో భాగంగా కేజీబీవీ పరిసరాలను క్లీన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థినులకు అందించే ఆహారం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం అవసరమైన మేర పోషకాలు వచ్చే విధంగా చూడాలని అన్నారు. అంతకు ముందు ఓదెల మండలం కొలనూరు గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా అమలు చేస్తున్న పారిశుధ్య పనులు, ఫైల్ క్లీయరెన్స్ అంశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

కాసుల పల్లెలో గ్రామ సభ

పెద్దపల్లి,మార్చి 10(జనంసాక్షి) : పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గద్దల రాజ శేఖర్ మాట్లాడుతూ పారిశుద్ధం, విద్యుత్ దీపాలు, త్రాగునీరు, అంగన్వాడి పిల్లలు ఆరోగ్య భద్రత ,రోడ్డు వెడల్పు, మొక్కలు నాటడం, తదితర అంశాలపై వ చర్చించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల హరీష్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిరక్షరాస్యతను తొలగించిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

సర్పంచ్ పల్లె మాధవి నారాయణ

పెద్దపల్లి,మార్చి 10(జనంసాక్షి) : నిరక్షరాస్యతను, తొలి మహిళ ఉపాధ్యాయురాలు.సామాజిక వివక్షను తొలగించడానికి తన జీవితాన్ని అంకితం చేసిన ధీర వనిత సావిత్రి బాయి పూలే అని కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘ సంస్కర్త, కవయిత్రి సావిత్రిబాయి పూలే అని, స్త్రీ విద్య, సమానత్వం కోసం కృషి చేశారని కొనియాడారు. వారితో గ్రామ పాలకవర్గం మరియు పంచాయతీ కార్యదర్శి ,తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీకృష్ణ

బోధన్, మార్చి 10 (జనంసాక్షి) : ఈ నెల మార్చి 14వ తేది నుంచి జరిగే 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష కేంద్రంలో గందరగోళానికి గురి కాకుండా పరీక్షలను ప్రశాంతంగా రాయాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ) ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీకృష్ణ అన్నారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ సంధర్భంగ విద్యార్థులు పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతో వారి అనుబంధాన్ని గుర్తు చేసుకుంటు భారమైన హృదయంతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఖైరాన్, జ్యోతి, సంజీవ్, వెంకట్, రామ్మోహన్, విద్యాసాగర్, రాకేష్, కిశోర్, నాగేశ్వరరావు, స్నేహ,కళ్యాణి, రాజ్యలక్ష్మి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ఓ కార్యాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మార్చి 10(జనంసాక్షి) : నూతనంగా ప్రారంభించిన మండల రెవెన్యూ అధికారి కార్యాలయం ద్వారా మండల ప్రజలకు మెరుగైన సేవలు వేగవంతంగా అందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 75 లక్షల రూపాయల గ్రాంట్ నిధులతో నూతనంగా నిర్మించిన మండల రెవెన్యూ అధికారి కార్యాలయాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, అదనపు కలెక్టర్ డి.వేణులి లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఎం.ఆర్.ఓ కార్యాలయ నిర్మాణం చాలా రోజులుగా పెండింగ్ లో ఉందని, 75 లక్షల రూపాయలతో అన్ని వసతులతో కూడిన నూతన తహసిల్దార్ కార్యాలయాన్ని నిర్మించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. నూతన కార్యాలయం నుంచి ప్రజలకు మెరుగైన సేవలు అందాలని, వారి సమస్యలు సత్వరపు పరిష్కారం అయ్యే దిశగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ గ్రామాలను క్లస్టర్ గా విభజించి ప్రతి క్లస్టర్ కు గ్రామ పరిపాలన అధికారి నియమించామని తెలిపారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత డిస్పోజ్ చేయాల్సి ఉంటుందని , ప్రతి దరఖాస్తు వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,లి ప్రజలకు సేవలు అందించే రెవెన్యూ శాఖకు మండలంలో మంచి కార్యాలయం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేస్తున్నట్లు తెలిపారుప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల పెంపు ,నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేద రైతులకు ఉన్న భూ హక్కుల సంరక్షణ కోసం భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర్ రావు,ఎంపిడిఓ రామ్మోహన్ చారి,ప్రజా ప్రతినిధులు ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్న లాప్రోస్కోపిక్ సర్జరీలు

డాక్టర్ కే శ్రీధర్ (సూపరిండెంట్)..

పెద్దపల్లి మార్చి 10(జనం సాక్షి) జిల్లా ప్రతినిది.. పెద్దపల్లి మండలం బొనీపల్లి కి చెందిన 30 సంవత్సరాల ఒక మహిళ తీవ్రమైన కుడివైపు కడుపునొప్పితో బాధఎదుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రాగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ ఉంది అని కనుక్కోవడం జరిగిందనీ మరియు అదే విధం గా మంచిర్యాల కి చెందిన 40 సంవత్సరాల ఒక వ్యక్తి కుడివైపు కడుపునొప్పితో బాధపడుతూ నెల క్రితం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గాల్ బ్లాడర్ నెక్ లో స్టోన్ మరియు ఇన్ఫెక్షన్ ఉంది అని కనుక్కోవడం జరిగిందనీ సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ తెలిపారు.ఇన్ఫెక్షన్ తగ్గడం కోసం 3 వారాలు మందులు ఇవ్వడం జరిగింది. ఇన్ఫెక్షన్ తగ్గిన తరువాత మంగళవారం ఇద్దరు పేషెంట్ లకు అధునాతన పద్ధతిలో లాప్రోస్కోపిక్ కోలిసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు.అదేవిధంగా పెద్దపల్లి కి చెందిన 33 సంవత్సరాల ఒక మహిళ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోగా గర్భాశయం రెండు భాగాలుగా ఉండడం గమనించారు. ఒక భాగం లో మరియు అటు వైపు గర్భాశయ నాళం(ఫలోపియన్ ట్యూబ్) లో ఎన్డోమెట్రియోసిస్ అనే వ్యాధి ఉందని గుర్తించి చెడిపోయిన భాగాన్ని తొలగించడం జరిగిందన్నారు.అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారుఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా గాని మరియు ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ ని, (ఆర్ ఎం ఓ)ని, నేరుగా సూపరింటెండెంట్ ని సంప్రదినీచగలరు లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియచేసారు.....

గాలికుంటు నిరోధక టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

మండల పశువైద్య అధికారి ప్రమోద్

ఎడపల్లి, మార్చి 10 (జనంసాక్షి) : పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధితో పాడి రైతులకు ఆర్థికంగా నష్టం జరుగుతుందని అయితే ప్రభుత్వం పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధికి ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలను అందించనుందని దీనిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎడపల్లి మండల పశు వైద్య అధికారి ప్రమోద్ స్పష్టం చేశారు. మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలో ఉచిత గాలికుంటు నిరోధక టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాలికుంటు వ్యాధి పశువులకు వచ్చే అంటువ్యాధి అని అన్నారు. ఇది ప్రాణాంతకం కాకపోయినప్పటికీ పాడి పశువులలో పాల ఉత్పత్తి తగ్గిపోతుందన్నారు. ఈ వ్యాధి మార్చి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో వస్తుందని అందుకు తెలంగాణ ప్రభుత్వం రైతుల బారిన ఆర్థిక భారం పడకుండా ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను అందిస్తుందని ఆయన అన్నారు. ఉచితంగా అందించే గాలికుంటు నిరోధక టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్య అధికారి ప్రమోద్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఉపసర్పంచ్ మచ్కూరు గంగాధర్, వార్డు మెంబర్లు, పాడి రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మున్సిపల్,రీజనల్ డైరెక్టర్, అడ్మినిస్ట్రేషన్ అధికారికి ఘన స్వాగతం పలికిన కమిషనర్ మున్సిపల్ చైర్ పర్సన్

సుల్తానాబాద్,మార్చి 10(జనంసాక్షి) :
ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయాన్ని మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్ అధికారి షాహిద్ మసూద్ కు మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆధ్వర్యంలోని కౌన్సిలర్లు ఘన స్వాగతం పలికి పూల మొక్క లు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి పనులపై ప్రజాపాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమాలపై ఆరా తీశారు. మున్సిపల్ లో ఉన్నటువంటి సమస్యలపై ఆర్డి ఎం ఎ దృష్టికి తీసుకువెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అంతేకాకుండా ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత కౌన్సిలర్లుగా చైర్మన్గా గెలిచిన నాయకులపై ఉంటుందని, స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఇచ్చినటువంటి ప్రతి ఒక్క అంశంపై అన్ని వార్డులలో కార్యక్రమాలు నిర్వహించి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో అన్ని శాఖలకు సంబంధించిన అంశాలను క్రోడీకరించారని, ప్రతి శాఖ కార్యాలయాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక క్షేత్రస్థాయిలో జరగాలన్నారు. అనంతరం పలు వార్డులలో సందర్శించి తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించడంతోపాటు అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్, వివిధ వార్డు కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వరప్రదీప్, భాకం సాయికిరణ్, చింతల రాజు, తొర్రికొండ ప్రభాకర్, సి ద్ధ తిరుపతి, అమీరిశెట్టి శ్రావణి రాకేష్, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, గరిగే శోభారాణి

శ్రీనివాస్, కందునూరి సమతా కుమార్, ఈర్ల స్వరూప శేఖర్, గా దాసు మంజుల రవీందర్, శంకరమ్మ, తోపాటు మున్సిపల్ మేనేజర్ అలీముద్దిన్, ఏ ఈ రాజ్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి తిరుపతమ్మ, మున్సిపల్ సిబ్బంది రమేష్, శివ, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బ్లూ స్టార్ వాటర్ డిస్పెన్సర్ బహుకరణ

సుల్తానాబాద్,మార్చి 10 (జనంసాక్షి) :
డ్ పి హెచ్ ఎస్,గర్ల్స్ సుల్తానాబాద్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో సేవలందించి, ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన సోమిడి మురళీధర్ రిటైర్డ్ హెచ్ఎం,కంకటి పద్మ లు తమ ఉదారతను చాటుకున్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన వారు, రిటైర్మెంట్ తర్వాత కూడా తమ స్కూల్ కాంప్లెక్స్ పై ఉన్న మమకారాన్ని ప్రదర్శించారు.స్కూల్ కాంప్లెక్స్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థుల కోసం వీరు ఒక నూతన "బ్లూ స్టార్ వాటర్ డిస్పెన్సర్" ను బహుకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తోట దివాకర్ మాట్లాడుతూ, మురళీధర్ , పద్మ సేవలను కొనియాడారు. పదవీ విరమణ పొందినా, విద్యార్థుల కోసం వారు చూపిన చొరవ అందరికీ ఆదర్శప్రాయమని ప్రశంసించారు. తమ కాంప్లెక్స్ కు ఇంతటి ఉపయోగకరమైన వస్తువును అందించినందుకు మురళీధర్,పద్మ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మృతురాలి జ్ఞాపకార్థం కార్మికులకు అన్నదానం

సుల్తానాబాద్,మార్చి 10(జనంసాక్షి) :
మండల కేంద్రానికి చెందిన కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దాసోహం వెంకటేశ్వర్లు తల్లి దాసోహం సరోజన జ్ఞాపకార్థం మున్సిపల్ కార్మికులకు అన్నదానం చేపట్టారు. గత ఆరు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన సరోజ న జ్ఞాపకార్థం మున్సిపల్ కార్మికులకు చికెన్ బిర్యానీ, వాటర్ బాటిల్స్, పండ్లు మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత చేతులు మీదుగా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ తల్లి మృతి తో పుట్టెడు దుఃఖంలో ఉన్న వారి కుమారులకు భగవంతుడు మంచి చేయాలన్నారు.వారి వెంట మాజీ సర్పంచ్ ఐల సాంబమూర్తి ,గాదం వినయ్, సంఘం నాయకులు పూసాల సత్తయ్య,జూపాక కుమారస్వామి మియాపురం రాజు,సత్యం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల్లో ఆరోగ్య చైతన్యం కోసం 2కే రన్

- మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

సుల్తానాబాద్,మార్చి 10(జనంసాక్షి) :
ప్రజల్లో ఆరోగ్య చైతన్యం కోసం 2కే రన్ నిర్వహించడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో 2కే రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని విద్యార్థులు, యువకులు, మహిళలు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఆరోగ్యం మనిషికి అత్యంత విలువైన సంపద అని పేర్కొన్నారు. నిత్యం వ్యాయామం చేయడం, నడక అలవాటు చేసుకోవడం ద్వారా శారీరకంగా,మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. పట్టణంలోని శాస్త్రీయ నగర్ మెయిన్ రోడ్డు నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు సాగిన ఈ 2కే రన్ కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందన లభించింది. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత,మున్సిపల్ కమిషనర్ రమేష్ కౌన్సిలర్లు,ఉట్ల వర ప్రదీప్, బాకం సాయికిరణ్, తోర్రి కొండ ప్రభాకర్, చింతల రాజు, అమీర్ శెట్టి శ్రావణి రాకేష్, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, గాదాసు మంజుల రవీందర్, కందు నూరి సమతా కుమార్, శంకరమ్మ, సిద్ధ తిరుపతి, గరిగే శోభారాణి

శ్రీనివాస్, ఈర్ల స్వరూప శేఖర్,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి,సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్, ఎంఈఓ రాజయ్య, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఐల రమేష్,కందుకూరి ప్రకాష్ రావు,అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పక్షపాతి ఎమ్మెల్యే విజయరమణారావు రాములపల్లిలో తీరిన నీటి కష్టాలు!

ఎమ్మెల్యే విజయ రమణారావు ఔదార్యం!!

ఎలిగేడు,మార్చి 10 (జనంసాక్షి) :
ఎలిగేడు, మండల పరిధిలో ఉన్న రామునిపల్లి గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద నీటి సౌకర్యం లేక గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురి కావడం తో విషయం తెలుసుకొని ఎమ్మేల్యే విజయరమణా రావు వెంటనే స్పందించి తన నిధుల నుంచి చేతి పంపు బోరు వేయించడం తో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ సిద్ధి తిరుపతి యాదవ్ ,ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు ,గ్రామ ప్రజలు పాల్గొనగా, మంచినీటి సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే విజయరమణారావుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల ప్రతిభకు వేదికగా "ది గ్రేట్ ఇంగ్లీష్ గాలా"

సుల్తానాబాద్,మార్చి10(జనంసాక్షి) :
సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు "ది గ్రేట్ ఇంగ్లీష్ గాలా" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషపై ఆసక్తిని పెంపొందించడమే కాకుండా వారి భాషా నైపుణ్యాలను మెరుగుపరచేందుకు దోహదపడింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఇంగ్లీష్ ప్రసంగాలు, కథలు, కవితా పఠనం, నాటికలు తదితర కార్యక్రమా లను ప్రదర్శిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకునేలా సాగడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరమని అన్నారు. ఇంగ్లీష్ భాషలో ప్రావీణ్యం సాధించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. విద్యార్థులు ధైర్యంగా ముందుకు వచ్చి తమ ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయం అని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తున్నా మని చెప్పారు. విద్యార్థులు వేదికపై మాట్లాడే ధైర్యం పెంపొందించు కోవడంతో పాటు సృజనాత్మకతను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు, విద్యార్థినీ విద్యారు లు, తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ప్రేమర్శించిన కర్ణకంటి మంజుల రెడ్డి

అధైర్యపడొద్దు అండగా ఉంటామన్న మంజుల అక్క

చిగురుమామిడి మార్చి10 (జనంసాక్షి): మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన జంగాపల్లి రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా,దురిశెట్టి రాజు అనే యువకుడు బావిలో పడి ఆత్మహత్య చేసుకొని మృతిచెందగా అట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు,ప్రముఖ సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి మంగళవారం వారి వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి చిత్రపాటాలకు పూలమాలలు వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.అనంతరం వారి వారి మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని ఓదార్చారు.రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాజుకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారన,బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని మంజుల రెడ్డితో విలపించారు.కొండాపూర్ గ్రామంలో ఇద్దరి యువకుల మృతి తనను తీవ్రంగా కలిసిందని మంజుల రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామ ఉపసర్పంచ్ మాచర్ల శ్రీనివాస్,కళాకారుడు మాచర్ల సృజన్ ల తల్లి మాచర్ల కనుకవ్వ ఇటీవల అకాల మరణాన్ని చింతిస్తూ వారి పవిత్ర ఆత్మశాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబాన్ని ఓదార్చారు. హుస్నాబాద్ పట్టణంలోని కాంగ్రెస్

పార్టీ సీనియర్ నాయకులు చావుల రాజయ్య సతీమణి సావుల విజయ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట సర్పంచ్శ్రీ ఫోరం చిగురుమామిడి మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్, మంజుల అక్క యువసేన హుస్నాబాద్ నియోజకవర్గ బాధ్యులు రవీందర్ రెడ్డి, కొండాపూర్ గ్రామ ఉపసర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్, వార్డు సభ్యుడు రెడ్డి ఐలయ్య,గ్రామ యువకులు మంజులక్క యువసేన సభ్యులు ఉన్నారు.

శ్రీభాషిత విద్యార్థి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక

ఆర్మూర్,మార్చి10(జనంసాక్షి): ఆర్మూర్ పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థి వి.రుష్విక్ అబాకస్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ అన్నారు.ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన అబాకస్ జాతీయస్థాయి పోటీలలో స్టార్ జూనియర్ లెవెల్ ఫోర్ లో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి అంతర్జాతీయ స్థాయి అబాకస్ పోటీలకు ఎంపికైనందున వారు అభినందించారు.మా విద్యార్థి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని,ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబు గారు ఆటో డ్రైవర్ల బడ్జెట్ పై నోరు విప్పాలి

- ఆటో డ్రైవర్లకు ఉపాధి లేక బజార్ల పడ్డాం!!
- ఎనగందుల నాంపల్లి ఆటో జేఏసీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు

సుల్తానాబాద్,మార్చి 10(జనంసాక్షి) : ఎన్నికలకు ముందు ఆటో డ్రైవర్లకు ఉపాధి కల్పిస్తామని, సంవత్సరానికి 12000, రూపాయలు అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టో కమిటీకి చైర్మన్ గా ఉన్న రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, నోరు విప్పాలని ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు మంగళవారం డిమాండ్ చేశారు. ఆటోల డ్రైవర్లకు బడ్జెట్ కేటాయిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న, ఇంతవరకు నెరవేర్చలేదని తక్షణమే దానిపై మంత్రి శ్రీధర్ బాబు ఈ బడ్జెట్ సమావేశాల్లోనే ఆటోల డ్రైవర్లకు ఉపాధి నిమిత్తం, బడ్జెట్ కేటాయించే విధంగా నిర్ణయం తీసుకోవాలని, కోరారు. మంథనిలో జరిగే పర్యటనలో పాల్గొనడానికి విచ్చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ఆటోలకు న్యాయం చేస్తామని తమ నోరు విప్పాలని సుల్తానాబాద్ పట్టణంలో జరిగిన ఆటో యూనియన్ల సమావేశంలో ఆటో డ్రైవర్ల జేఏసీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు, ఎనగందుల నాంపల్లి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల సంఘం జేఏసీ నాయకులు తిరుపతి, సమ్మయ్య, లక్ష్మణ్, రవి,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం

గన్నేరువరం, మర్చి 10 (జనంసాక్షి): గన్నేరువరం మండల కేంద్రంలో మంగళవారం ప్రైమరీ, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్య సంవత్సరం 2025-26 ను పురస్కరించుకొని పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల వార్షిక ప్రగతి నివేదికను తల్లిదండ్రులు, గ్రామస్తులు ముందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రామయ్య ఉంచటం జరిగింది. ఈ కార్యక్రమంలో కరాటే ప్రదర్శన, పాటలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సైన్స్ డే తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు కె. రామయ్య, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సాయి శిరీష ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

మురికి నీరు పోవడానికే ఇంకుడు గుంతల నిర్మాణం

సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

రామగిరి జనంసాక్షి : మురికి నీరు పోవడానికే ఇంకుడు గుంతల నిర్మాణమని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్ లో మురికి కాలువ ఆఖరి లో భారీగా నీరు నిలుస్తుందని వచ్చిన ఫిర్యాదుల మేరకు ప్రభుత్వం ఇంకుడు గుంతను మంజూరు చేసింది. దీనితో ఇంకుడు గుంత పనులను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, పంచాయితీ సెక్రటరీ గంగుల సంతోష్, స్థానిక నాయకులు రామిడి వెంకటేశ్వర్లు, బెజ్జాల ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

గర్రెపల్లి లో హెల్త్ క్యాంప్

సుల్తానాబాద్,మార్చి 10(జనంసాక్షి) : మండలంలోని గర్రెపల్లి గ్రామం లో పద్మపాని సొసైటీ లింక్ వర్కర్ కాంపల్లి నరేంద్ర ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఉదయ్ కుమార్ సర్పంచ్ వీరగోని రమేష్ ఉపసర్పంచ్ బోగిరి నవీన్ ఏఎన్ఎం జమున రాణి, స్వరూప రాణి,పద్మపాని సొసైటీ సూపర్వైజర్ లక్ష్మణ్ లింక్ వర్కర్ కవంపల్లి సంపత్ నూనెటి శ్రీలత తదితరులు పాల్గొనగా, మెడికల్ క్యాంపులో దాదాపు 91 మందికి రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా,హెచ్ఐవి ఎస్ టి ఐ టీబి వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.

మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్

సుల్తానాబాద్,మార్చి 10(జనంసాక్షి) : సుల్తానాబాద్ పట్టణ కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసోహం వెంకటేశ్వర్లు తల్లి దాసోహం సరోజన గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం, మృతురాలు దాసోహం సరోజన ఇంటికి వెళ్లి ఏ గోలపు సదయ్య గౌడ్, సరోజన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అల్లెశీకి హరిప్రసాద్, అయిల సాంబమూర్తి, దాసోహం శ్రీనివాస్, అనీల్ కుమార్,సంతోష్ కుమార్,దాసోహం వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

బిజెపి పట్టణ అధ్యక్షుని తొలగించాలని వినతి

సుల్తానాబాద్,మార్చి 10(జనంసాక్షి) : భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మున్సిపల్ అధ్యక్షున్ని తొలగించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి కి బిజెపి నాయకుడు మహేష్,వినతి పత్రాన్ని అందించారు. మంగళవారం జిల్లా అధ్యక్షుడికి వినతిపత్రం ఇచ్చి పట్టణ అధ్యక్షులు ఒంటెద్దు పోకడ పోతున్నారని పార్టీలో ఏకచిత్రాధిపత్యం చెలాయిస్తూ ఎవరిని పట్టించుకోవడంలేదని క్రమశిక్షణ రాహి త్యం క్రింద చర్యలు తీసుకొని అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు బిజెపి నాయకులు మహేష్ పటేల్ వినతిపత్రంలో పేర్కొన్నారు.

ప్రమాణ స్వీకార మహోత్సవంను విజయవంతం చేయండి

శంకరపట్నం మార్చి10 జనంసాక్షి: ఈనెల 12న హైదరాబాద్ గాంధీ భవన్లో రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగం చైర్మన్ గా మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్య నారాయణ పదవి స్వీకారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. శంకరపట్నం మండల కేంద్రంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొజ్జ చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వాహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానకొండూరు ఎమ్మెల్యే టిపిసిసి ఎస్సీ సెల్ అధ్యక్షుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఈనెల 12న గాంధీభవన్ లో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పదవి బాధ్యతల స్వీకరణ సందర్భంగా గాంధీభవన్ లో టిపిసిసి ఎస్సీ సెల్ అధ్యక్షులు గా ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్నీ శంకరపట్నం మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కవ్వంపల్లి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలధ్యక్షుడు గోపగోని బసవయ్య, టిపిసిసి ఉపాధ్యక్షులు వెన్న రాజ మల్లయ్య, జిల్లా నాయకులు బండారి తిరుపతి, జిల్లాఎస్సీ సెల్ కన్వీనర్లు కన్కం విద్యాసాగర్, వినోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడెపు అజయ్, మహేష్ భూమా ప్రవీణ్, ఆరేపెల్లి ఓదెలు, కొమురయ్యా, గాజుల మల్లయ్య, మ్యకల సుభాష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బుల్ బార్‌లపై కేంద్రం నిషేధం

మీ కారుకు ఉంటే వెంటనే తీసేయండి, లేదంటే ఫైన్ తప్పదు

ముస్తాబాద్ మార్చి 10 (జనంసాక్షి)

చాలా మంది వాహనదారులు తమ కారును మరింత ఆకర్షణీయంగా కనిపించేందుకు లేదా అదనపు రక్షణ కోసం కొన్ని యాక్సెసరీలను అమర్చుకుంటారు.వాటిలో ముఖ్యంగా కనిపించేది బంపర్ గార్డ్. దీనిని సాధారణంగా బుల్ బార్ లేదా క్రాష్ గార్డ్ అని కూడా పిలుస్తారు.ఈ మెటల్ బార్‌లను సాధారణంగా కారు ముందు లేదావెనుక .బంపర్‌పైఅమరుస్తారు.ముఖ్యంగా ఎస్ యు వి లు లేదా పెద్ద కార్లలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. ఇవి కారుకు రక్షణ కల్పిస్తాయని చాలా మంది భావిస్తారు.కానీ,ఇందులో పూర్తిగా వాస్తవం లేదు. నిజానికి, మన దేశంలో ఈ బుల్ బార్‌లు/బంపర్ గార్డ్‌లను వాడటం చట్టవిరుద్ధం అనే విషయం చాలా మందికి తెలియదు.(2017లోనే కేంద్రం నిషేధం)వాహన భద్రతను దృష్టిలో ఉంచుకుని,' రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ 2017లో కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా కార్లకు బుల్ బార్‌లు లేదా బంపర్ గార్డ్‌లను నిషేధించింది.కార్లకు మాత్రమే కాదు,ఈ నిబంధన దాదాపు అన్ని రకాల వాహనాలకు వర్తిస్తుంది.ముఖ్యంగా లు,జీపులు లేదా ఇతర కార్లకు అదనంగా అమర్చే మెటల్ గార్డ్‌లు వాహన భద్రత ప్రమాణాలకు విరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. ఎయిర్‌బ్యాగ్‌లపై ప్రభావంబంపర్ గార్డ్‌లు కారుకు అదనపు రక్షణ ఇస్తాయని చాలా మంది భావిస్తారు. కానీ భద్రత నిపుణుల ప్రకారం ఇవి ప్రమాద సమయంలో ఎయిర్‌బ్యాగ్ వ్యవస్థ పనితీరును దెబ్బతీసే అవకాశం ఉంది. సాధారణంగా కారు ఢీకొన్నప్పుడు వాహనంలోని సెన్సార్‌లు ప్రభావాన్ని గుర్తించి వెంటనే ఎయిర్‌బ్యాగ్‌లను తెరుస్తాయి.కానీ ముందు భాగంలో బుల్ బార్ లేదా బంపర్ గార్డ్ ఉండటం వల్ల ఆ ప్రభావం సెన్సార్‌లకు సరైన విధంగా చేరకపోవచ్చు.దీని కారణంగా,కొన్ని సందర్భాల్లో ఎయిర్‌బ్యాగ్‌లు సమయానికి పని చేయకపోవచ్చు. దీంతో వాహనంలో ప్రయాణిస్తున్న వారికి ప్రమాదం పెరిగే అవకాశం ఉంటుంది. పాదచారులకు కూడా ప్రమాదంబుల్ బార్ లేదా బంపర్ గార్డ్ కేవలం కారులో ఉన్నవారికే కాకుండా పాదచారులకు కూడా ప్రమాదకరం.ఈ మెటల్ బార్‌లు చాలా దృఢంగా ఉండటం వల్ల ప్రమాద సమయంలో గాయాల తీవ్రత పెరిగే అవకాశం ఉంది. సాధారణంగా,ప్రమాద సమయంలో పాదచారులపై ప్రభావాన్ని కొంత వరకు తగ్గించేలా కార్ల బంపర్‌లను రూపొందిస్తారు.కానీ బుల్ బార్‌లు ఉండటం వల్ల ఆ రక్షణ తగ్గిపోతుంది. రోడ్డుపై నడిచే వ్యక్తులకు తీవ్రమైన గాయాలు

అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.ఎంత జరిమానా పడుతుంది. కారుకు బుల్ బార్ లేదా బంపర్ గార్డ్ అమర్చడం మోటారు వాహనాల చట్టం 1988 ప్రకారం నేరం. సెక్షన్ 190 , 191 కింద చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ట్రాఫిక్ పోలీసులు తనిఖీల సమయంలో వాహనంలో బుల్ బార్ కనిపిస్తే రూ.1000 నుంచి రూ.5000 వరకు జరిమానా విధించవచ్చు.అదేవిధంగా,రోడ్లపై బుల్ బార్‌తో వాహనం నడుపుతున్నట్లు గుర్తిస్తే, అక్కడికక్కడే వాటిని తొలగించే అధికారం కూడా ట్రాఫిక్ పోలీసులకు ఉంటుంది.వాహనదారులు గుర్తుంచుకోవాల్సిన విషయంచాలా మంది స్టైల్ కోసం లేదా కారుకు రక్షణ కోసం బుల్ బార్‌లను అమర్చుకుంటున్నారు. కానీ ఇవి చట్టపరంగా నిషేధితమైనవే కాకుండా భద్రత పరంగా కూడా ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు.అందుకే మీ కారులో బుల్ బార్ లేదా బంపర్ గార్డ్ ఉంటే వెంటనే తొలగించడం మంచిది. లేకపోతే ట్రాఫిక్ పోలీసులు తనిఖీ సమయంలో జరిమానా తప్పకపోవచ్చు.

ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ లో సత్తా చాటిన పోరుమల్ల సన్ రైస్ స్కూల్ విద్యార్థులు

మేడిపల్లి,మార్చి 10 (జనంసాక్షి):
ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ 2025-26 సంవత్సరానికి గాను 2026 జనవరి 30 రోజున,32 దేశాలలో 1నుండి 10 వ తరగతి వరకు నిర్వహించిన అంతర్జాతీయ మ్యాస్ ఒలంపియాడ్ ఫలితాలు నిన్న విడుదల కాగా ఈ పరీక్షలు విద్యార్థులు 100 కు పైగా, 100 లోపు జాతీయస్థాయి ర్యాంకులు సాధించగా వాసం మనస్విన్ జాతీయస్థాయి 4 వ ర్యాంకు, మర్రిపెల్లి సాన్విత 7వ ర్యాంకు, చిట్యాల పరిమిత 15వ ర్యాంకు, పానుగంటి సూర్యచరణ్ 20 వ ర్యాంకు, మార్గం రిషిక 22వ ర్యాంకులు సాధించినట్లుగా స్కూల్ ప్రిన్సిపల్ ఎడ్వర్డ్ జోయల్ తెలిపారు. మూల ప్రాంతాల్లో చదువుతూ పట్టణాలకు దీటుగా జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అందుకు సహకరించిన ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ మరియు డైరెక్టర్లు తౌటి తిరుపతిరెడ్డి అభినందించారు.

అంగన్వాడి సెంటర్‌లో పోషణ్ అభియాన్ కార్యక్రమం వార్డు కౌన్సిలర్ శీలం శ్రీనివాస్

జమ్మికుంట, మార్చి10 (జనం సాక్షి):

జమ్మికుంట పట్టణంలోని 27వ వార్డ్ కృష్ణ కాలనీ అంగన్వాడి సెంటర్ లొ వార్డు కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు కోడిగుడ్లు, పౌష్టికాహారం, చిన్న పిల్లలకి బాలామృతం, అలాగే పిల్లలకి అక్షరాభ్యాసం,బట్టల పంపిణీ, చిన్న పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ తో పాటు 28వ వార్డ్ కౌన్సిలర్ ఒగ్గు రమేష్, అంగన్వాడి సూపర్వైజర్ పద్మ, కెవికె ప్రశాంత్ మేడం,అంగన్వాడీ ఉపాధ్యాయులు వినయశ్రీ, మల్లిక, ఆర్పీలు మంజుల,సంధ్య ఆశ వర్కర్స్ స్వప్న, సరిత, గర్భిణీ స్త్రీలు, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

దేగాం గ్రామంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం

ఆర్మూర్, మార్చి 10 (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆలూరు మండలం దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రక్త పరీక్షలు,బీపీ,షుగర్ పరీక్షలు సహా మొత్తం ఐదు రకాల పరీక్షలు చేసి అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు అందించారు.ఈ కార్యక్రమం లో ఆలూరు ఎంపీడీఓ గంగాధర్, డీఆర్‌డీఏ డీపీఎం సుధాం వెంకటేశం,ఏపీఎం భూమేశ్వర్ గౌడ్, మెడికల్ ఆఫీసర్లు ఆయేషా, డా రక్షిత, దేగాం సర్పంచ్ ఇట్టేడి లింగారెడ్డి,గైనకాలజిస్ట్ డా.గీతా,ఆర్థోపెడిక్ డా.తల్మాన్, జనరల్ ఫిజీషియన్ డా.సృజిల్ బాబు,డెంటిస్ట్ డా. సతీష్,కంటి వైద్యురాలు డా.వైశాలి,పిల్లల వైద్యుడు డా.జైన్,సీసీ కల్పన,గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమా, గ్రామ సంఘం అధ్యక్షులు కావ్య, చంద్రకళ, వీఓఏలు నిశిత, జ్యోతి, ఆశా వర్కర్లు, మెడికల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆర్జీ-2 ఏరియాలో 18న మహిళా దినోత్సవం

యైటింక్లయిన్ కాలనీ మార్చి 10 (జనంసాక్షి):

సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఎన్‌సివోఎ క్లబ్‌లో ఈ నెల 18వ తేదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపనున్నట్లు ఏజియం (పర్సనల్) అరవింద్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అధికారుల సతీమణులకు ఈ నెల 13న ఉదయం 10 గం.లకు ఎన్‌సిఒఎ క్లబ్ నందు, అదే రోజు సాయంత్రం 4 గం.లకు సింగరేణి సంస్థ మహిళా ఉద్యోగినులకు జియం కార్యాలయ ఆవరణలో ఈ నెల 14న సంస్థ ఉద్యోగస్థుల సతీమణులకు, కాలనీ మహిళలకు సిఈఆర్‌క్లబ్ నందు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఆటల పోటీల్లో మహిళలలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

మోడీ నాయకత్వంలో దేశం సుభిక్షం

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ఆర్మూర్, మార్చి10 (జనంసాక్షి):

ప్రపంచ దేశాలు బాంబులతో దద్దరిలుతుంటే, నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా ఉందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఉద్గాటించారు. నందిపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నందిపేట్, డొంకేశ్వర్ మండలాలకు చెందిన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అందించిన 67 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పైడి మాట్లాడుతూ ప్రజలు ఎటు వెళ్లిన రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ప్రజా ప్రతినిధులను నిలదీస్తున్నారని ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు.కల్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం,విద్యార్థులకు స్కూటీలు,నాలుగు వేల పింఛన్ ఎక్కడ అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు.గోదావరి పుష్కరాలకు 300 కోట్ల నిధులు కేటాయించాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోరారు.పుష్కరాలతో ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందన్నారు.నందిపేట్ లో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు సంతోష్ రెడ్డి, నరేష్, ఆర్ఐలు దివ్య,అశోక్ సింగ్,బిజెపి మండలాల నాయకులు,కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సర్పంచ్ లను సన్మానించిన వినయ్ రెడ్డి

ఆర్మూర్, మార్చి10 (జనంసాక్షి):

నందిపేట్ మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఫంక్షన్ హాల్ లో మున్నూరు కాపు సంఘం సర్పంచ్ లను నందిపేట్ సర్పంచ్ సిలిండర్ లింగం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద మంద మహిపాల్,మాజీ జడ్పిటిసి సుదర్శన్ ఆధ్వర్యంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సన్మానించారు.ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డిని మున్నూరు కాపు సంఘం సభ్యులు సర్పంచులు,ఉపసర్పంచ్ లు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నందిపేట, డొంకేశ్వర్ మండలం సర్పంచులు,ఉప సర్పంచులు, మండల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు,ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మున్నూరు కాపు సంఘులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామ అభివృధే లక్ష్యం

సర్పంచ్ మనీషా సంజీవ్

ఆర్మూర్,మార్చి 10(జనంసాక్షి):
మండలంలోని నూతన గ్రామపంచాయతీగా ఏర్పడ్డ పల్లె (హరిపూర్) గ్రామములో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సభను ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ అధ్యక్షతన జరిగిన సభలో గ్రామానికి సంబంధించిన పలు సమస్యలు అధివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామంలో మౌలిక వసతులు,పారిశుద్ధ నిర్వహణ త్రాగు నీటి సరఫరా,విధిదీపాలు,డ్రైనేజీ వ్యవస్థ గురించి గ్రామస్తులు దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ మనీషా సంజీవ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల సమస్యలపై ప్రాధన్యత ఇస్తామని తెలిపారు.గ్రామ సభలో సభ్యులు మాట్లాడిన ప్రతి అంశాన్ని పరిశీలించి నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ కె చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో దశలవారీగా గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె భరోసా ఇచ్చారు.గ్రామ సభకు హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యమైతుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుంకపక రవి, ఇన్చార్జి సెక్రెటరీ లోక హరీష్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ రాజేశ్వర్. జీపీఓ జక్కా శ్రవణ్ వార్డ్ మెంబర్లు బేర చంద్రశేఖర్. ఎల్క శాంతి మాధురి లావణ్య మధుమిత సీ ఎ సర్దా సంతోష ఆశ వర్కర్ జ్యోతి లైన్మెన్ రాజు డీలర్ గణేష్ సర్దా గంగాధర్ సుధాకర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.